# ఇండియన్ పాలిటీ

## భారత రాష్ట్రపతి

1. మన దేశంలో రాష్ట్రపతి ఎన్నిక విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) కెనడా బి) జపాన్ సి) ఐరిష్ డి) స్పెయిన్

2. రాష్ట్రపతి ఎన్నికలు ఎవరు నిర్వహిస్తారు?
ఎ) లోక్‌సభ స్పీకర్ బి) రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్
సి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి) లోక్‌సభ/ రాజ్యసభ సెక్రటరీ జనరల్

3. రాష్ట్రపతి పదవికి పోటీ చేయడానికి కనిష్ఠ, గరిష్ఠ వయోపరిమితి ఎంత?
ఎ) కనీసం 35 – 80 సంవత్సరాలు బి) కనీసం 30 – 75 సంవత్సరాలు
సి) కనీసం 35 – గరిష్ఠ పరిమితి లేదు డి) కనీసం 25 – 65 సంవత్సరాలు

4. రాష్ట్రపతి ఎన్నిక పరోక్షంగా, నిష్పత్తి, ఓటు బదలాయింపు పద్ధతిలో జరగాలని రాజ్యాంగంలోని ఏ నిబంధన సూచిస్తోంది?
ఎ) 54వ బి) 53వ సి) 56వ డి) 55వ

5. రాష్ట్రపతి నామినేషన్‌ను కనీసం ఎంతమంది నియోజకులు, ఎలక్టోరల్ కాలేజ్ సభ్యులు బలపరచాలి?
ఎ) 60 – 60 బి) 50 – 50 సి) 70 – 70 డి) 40 – 40

6. ఏ సంవత్సరం జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రపతిగా డా. బాబూ రాజేంద్రప్రసాద్ ఎన్నిక జరిగింది?
ఎ) 1951 బి) 1952 సి) 1953 డి) 1954

7. రెండోసారి రాష్ట్రపతి పదవిని పొందడానికి ఉద్దేశించిన నిబంధన ఏది?
ఎ) 56వ బి) 59వ సి) 58వ డి) 57వ

8. రాష్ట్రపతి పదవికి పోటీచేసే వారి అర్హతలకు సంబంధించి కిందివాటిలో ఏది సరైంది?
ఎ) ఎలక్టోరల్ కాలేజ్ సభ్యుల్లో 50 మంది బలపరచాలి.
బి) భారత పౌరుడై ఉండాలి.
సి) లోక్‌సభ సభ్యుడు కావడానికి ఉండాల్సిన అర్హతలన్నీ ఉండాలి.
డి) పైవన్నీ సరైనవే.

9. ప్రస్తుతం ఏ సంవత్సర జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రపతి ఎన్నికను నిర్వహించారు?
ఎ) 1951 బి) 1961 సి) 1971 డి) 1981

10. రాష్ట్రపతిగా ఎన్నికవడానికి కావల్సిన అర్హతలను సూచించే నిబంధన ఏది?
ఎ) 58వ బి) 59వ సి) 60వ డి) 61వ

11. రాష్ట్రపతి ఎన్నికకు ఏర్పడిన ఎలక్టోరల్ కాలేజ్‌లో సభ్యులెవరు?
ఎ) పార్లమెంటు ఉభయ సభల సభ్యులు
బి) అన్ని రాష్ట్రాల విధాన సభల సభ్యులు
సి) కేంద్రపాలిత ప్రాంతాల విధాన సభల సభ్యులు
డి) పై అందరూ

**12.** మన దేశ మొదటి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఏ రాష్ట్రానికి చెందినవారు?

ఎ) తమిళనాడు బి) బిహార్ సి) కర్ణాటక డి) ఆంధ్రప్రదేశ్

**13.** స్వాతంత్య్రం వచ్చిన తర్వాత జన్మించి రాష్ట్రపతిగా ఎన్నికైన మొదటి వ్యక్తి?

ఎ) అబ్దుల్ కలాం బి) ప్రణబ్ ముఖర్జీ సి) రామ్‌నాథ్ కోవింద్ డి) వి.వి.గిరి

**14.** రాష్ట్రపతి ప్రమాణ స్వీకారం గురించి తెలిపే నిబంధన?

ఎ) 60వ బి) 61వ సి) 62వ డి) 59వ

**15.** పుదుచ్చేరి, దిల్లీ కేంద్రపాలిత ప్రాంతాల శాసన సభ్యులకు రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనే అర్హత కల్పించిన రాజ్యాంగ సవరణ ఏది?

ఎ) 69వ బి) 71వ సి) 70వ డి) 72వ

**16.** రాష్ట్రపతి ఎన్నికల్లో కిందివారిలో ఎవరికి ఓటుహక్కు ఉండదు?

ఎ) లోక్‌సభకు రాష్ట్రపతి నియమించిన వారికి

బి) రాజ్యసభకు రాష్ట్రపతి నియమించిన వారికి

సి) రాష్ట్ర విధానసభకు గవర్నర్ నియమించిన వారికి

డి) పై అందరికీ

**17.** రాష్ట్రపతి జీతభత్యాలను (గౌరవ వేతనం) ఏ షెడ్యూల్ సూచిస్తుంది?

ఎ) 2వ బి) 4వ సి) 5వ డి) 6వ

**18.** కిందివాటిలో ఏది సత్యం?

1. రాష్ట్రపతి ఎన్నికల సమయానికి అర్హులైన ఓటర్ల స్థానాలు ఖాళీ ఉంటే ఎన్నిక వాయిదా వేయాలి.

2. వాయిదా వేయాల్సిన అవసరం లేదు

ఎ) 2 మాత్రమే సత్యం బి) 1, 2 అసత్యం సి) 1 మాత్రమే సత్యం డి) 1, 2 సత్యం

**19.** రాష్ట్రపతి ఏ కారణంగానైనా రాజీనామా చేయాల్సి వస్తే ఎవరిని సంప్రదించాలి?

ఎ) ప్రధాని బి) లోక్‌సభ స్పీకర్

సి) ఉపరాష్ట్రపతి డి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**20.** కిందివాటిలో ఏది సత్యం?

1. 59వ నిబంధన ప్రకారం రాష్ట్రపతి వేతనాన్ని పార్లమెంటు నిర్ణయిస్తుంది.

2. రాష్ట్రపతి వేతనాన్ని సంఘటిత నిధి నుంచి చెల్లిస్తారు

ఎ) 2 మాత్రమే సత్యం బి) 1, 2 సత్యం సి) 1 మాత్రమే సత్యం డి) 1, 2 అసత్యం

**21.** కిందివారిలో తమిళనాడు నుంచి ఎన్నికైన రాష్ట్రపతి ఎవరు?

ఎ) రాధాకృష్ణన్ బి) అబ్దుల్ కలాం సి) ఆర్. వెంకట్రామన్ డి) పై అందరూ

**22.** కిందివాటిలో ఏది సత్యం?

1. రాజ్యాంగ రీత్యా ఒక వ్యక్తి రాష్ట్రపతి పదవికి ఎన్నిసార్లయినా పోటీ చేయవచ్చు.

2. సంప్రదాయం ప్రకారం ఒక వ్యక్తి రెండుసార్లకు మించి రాష్ట్రపతి పదవి చేపట్టరాదు.

ఎ) 1, 2 సత్యం బి) 1, 2 అసత్యం సి) 2 మాత్రమే సత్యం డి) 1 మాత్రమే సత్యం

www.eenadupratibha.net

**23.** 53వ నిబంధన ప్రకారం కిందివాటిలో ఏది సరైంది?

ఎ) దేశానికి రాష్ట్రపతి ప్రధాన కార్యనిర్వహణాధికారి.

బి) దేశపాలన అంతా అతని పేరు మీదే జరుగుతుంది.

సి) పరిపాలనలో సహకరించడానికి ఉన్నతాధికారులను నియమిస్తారు, రాష్ట్రపతి సర్వసైన్యాధ్యక్షుడు.

డి) పైవన్నీ సరైనవే.

**24.** రాష్ట్రపతి తన అధికారాలు వినియోగించుకున్నప్పుడు ప్రధాని మంత్రిమండలి సలహాను పాటించాలని ఏ నిబంధన సూచిస్తుంది?

ఎ) 73 (1) బి) 74 (1)

సి) 71 (1) డి) 72 (1)

**25.** ప్రధాని, మంత్రిమండలి సలహాను రాష్ట్రపతి 'విధిగా' పాటించాలని ఏ రాజ్యాంగ సవరణలో వివరించారు?

ఎ) 42వ బి) 43వ సి) 44వ డి) 41వ

**26.** రాష్ట్రపతిని అధికారం నుంచి తొలగించడానికి పార్లమెంటుకు మహాభియోగ తీర్మానం ఆమోదించే అర్ధ న్యాయసంబంధ అధికారాన్ని ఏ నిబంధన సూచిస్తుంది?

ఎ) 64వ బి) 63వ సి) 62వ డి) 61వ

**27.** మహాభియోగ తీర్మానాన్ని ముందుగా ఏ సభలో ప్రవేశపెట్టాలి?

ఎ) ఉమ్మడి సమావేశంలో బి) లోక్‌సభలో సి) రాజ్యసభలో డి) ఏ సభలోనైనా

**28.** తాత్కాలిక రాష్ట్రపతిగా పనిచేసిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎవరు?

ఎ) కోకా సుబ్బారావు బి) పాఠక్ సి) మహ్మద్ హిదయతుల్లా డి) జాకీర్ హుస్సేన్

**29.** మొదటిసారి దేశంలో జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటించిన రాష్ట్రపతి?

ఎ) అబ్దుల్ కలాం బి) సర్వేపల్లి రాధాకృష్ణన్ సి) వి.వి.గిరి డి) జాకీర్ హుస్సేన్

**30.** మహాభియోగ తీర్మానం ఆమోదానికి సంబంధించి కిందివాటిలో ఏది సరైంది?

ఎ) తీర్మానాన్ని ప్రవేశపెట్టే సభలో 1/4 వంతు సభ్యుల మద్దతు ఉండాలి.

బి) తీర్మానానికి సభలోని సభ్యులలో 2/3 వంతు సభ్యుల ఆమోదం ఉండాలి.

సి) రెండో సభలో కూడా 2/3 వంతు సభ్యుల ఆమోదం ఉండాలి.

డి) పైవన్నీ సరైనవే.

**31.** రెండుసార్లు రాష్ట్రపతి పదవిని నిర్వహించిన వారెవరు?

ఎ) బాబూ రాజేంద్రప్రసాద్ బి) వి.వి.గిరి సి) నీలం సంజీవరెడ్డి డి) బి.డి.జెట్టి

**32.** కిందివాటిలో ఏది సత్యం?

1. రాష్ట్రపతి పదవీకాలం (అయిదేళ్లు) పూర్తి అయినప్పటికీ అనివార్య కారణాల వల్ల నూతన రాష్ట్రపతి ఎన్నిక పూర్తి కాకపోతే, పాత రాష్ట్రపతే పదవిలో కొనసాగుతారు.
2. రాష్ట్రపతి పదవీకాలం పూర్తయినప్పటి నుంచీ ఉపరాష్ట్రపతి తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరిస్తారు.

ఎ) 2 మాత్రమే సత్యం బి) 1 మాత్రమే సత్యం సి) 1, 2 సత్యం డి) 1, 2 అసత్యం

**33.** రాష్ట్రపతి పదవిని చేపట్టిన మొదటి మహిళ ఎవరు?

ఎ) మీరా కుమార్ బి) లక్ష్మీ సెహగల్ సి) సుచిత్రా మహాజన్ డి) ప్రతిభా పాటిల్

www.eenadupratibha.net

**34.** 'పాకెట్ వీటో' ను మొదటగా ఏ రాష్ట్రపతి, ఏ బిల్లు విషయంలో ఉపయోగించారు?

ఎ) వి.వి.గిరి – రిజర్వేషన్ల బిల్లు
బి) జైల్‌సింగ్ – పోస్టల్ బిల్లు
సి) ఆర్.వెంకట్రామన్ – పార్టీ ఫిరాయింపుల బిల్లు
డి) జాకీర్ హుస్సేన్ – PEPSU

**35.** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా తాత్కాలిక రాష్ట్రపతిగా, ఉపరాష్ట్రపతిగా, మూడు ప్రధాన పదవులు నిర్వహించినవారెవరు?

ఎ) ఎం.సి. చాగ్ల
బి) బి.డి. జెట్టి
సి) పాఠక్
డి) మహ్మద్ హిదయతుల్లా

**36.** కింది అంశాలను సరిగా జతచేయండి.

1. ఎక్కువ కాలం రాష్ట్రపతి పదవి నిర్వహించినవారు — a. జ్ఞానీ జైల్‌సింగ్
2. మొదటి ముస్లిం రాష్ట్రపతి — b. నీలం సంజీవరెడ్డి
3. మొదటి సిక్కు రాష్ట్రపతి — c. రాజేంద్రప్రసాద్
4. ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి — d. జాకీర్ హుస్సేన్

ఎ) 1-c; 2-d; 3-a; 4-b
బి) 1-d; 2-a; 3-c; 4-b
సి) 1-a; 2-c; 3-d; 4-b
డి) 1-b; 2-a; 3 -d; 4-c

**37.** ఓటు హక్కును ఉపయోగించుకున్న మొదటి రాష్ట్రపతి ఎవరు?

ఎ) నీలం సంజీవరెడ్డి
బి) ఆర్.వెంకట్రామన్
సి) కె.ఆర్.నారాయణన్
డి) ప్రణబ్‌ముఖర్జీ

**38.** 'సస్పెన్సివ్ వీటో'ను ఏ రాష్ట్రపతి ఉపయోగించారు?

ఎ) శంకర్‌దయాళ్ శర్మ
బి) అబ్దుల్ కలాం
సి) వి.వి.గిరి
డి) జైల్‌సింగ్

**39.** రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవుల్లో ఏకకాలంలో ఖాళీ ఏర్పడితే తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరించేదెవరు?

ఎ) ప్రధాని
బి) లోక్‌సభ స్పీకర్
సి) రాజ్యసభ ఉపాధ్యక్షుడు
డి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**40.** దేశంలో రెండోసారి జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటించిన రాష్ట్రపతి ఎవరు?

ఎ) జ్ఞానీ జైల్‌సింగ్
బి) వి.వి.గిరి
సి) జాకీర్ హుస్సేన్
డి) ఆర్.వెంకట్రామన్

**41.** కిందివాటిలో ఏది సత్యం?

1. లోక్‌సభకు రాష్ట్రపతి నియమించిన సభ్యులు మహాభియోగ తీర్మానంలో ఓటు వేయవచ్చు.
2. రాష్ట్రపతి నియమించినవారు ఓటింగ్‌లో పాల్గొనరాదు.

ఎ) 2 మాత్రమే సత్యం
బి) 1, 2 అసత్యం
సి) 1 మాత్రమే సత్యం
డి) 1, 2 సత్యం

**42.** అంతరంగిక భద్రత కారణంగా జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటించిన మొదటి రాష్ట్రపతి ఎవరు?

ఎ) నీలం సంజీవరెడ్డి
బి) రాజేంద్రప్రసాద్
సి) ఫకృద్దీన్ అలీ అహ్మద్
డి) ఆర్.వెంకట్రామన్

**43.** మహాభియోగ తీర్మానం ద్వారా ఇంత వరకు ఎంత మంది రాష్ట్రపతులను తొలగించారు?

ఎ) ఒకరిని
బి) ఇద్దరిని
సి) ముగ్గురిని
డి) ఎవరినీ తొలగించలేదు

**జవాబులు**

**1–సి; 2–డి; 3–సి; 4–ఎ; 5–బి; 6–ఎ; 7–డి; 8–డి; 9–సి; 10–ఎ; 11–డి; 12–బి; 13–సి; 14–ఎ; 15–సి; 16–డి; 17–ఎ; 18–ఎ; 19–సి; 20–బి; 21–డి; 22–ఎ; 23–డి; 24–బి; 25–ఎ; 26–డి; 27–డి; 28–సి; 29–బి; 30–డి; 31–ఎ; 32–బి; 33–డి; 34–బి; 35–డి; 36–ఎ; 37–సి; 38–బి; 39–డి; 40–బి; 41–సి; 42–సి; 43–డి.**

**రచయిత: మెరుపుల నారాయణమూర్తి**